
# లేగదూడ

పి.పి.వరప్రసాదరావు

గేదెలు దూడల కోసం అరుస్తున్నాయ్...

దూడలు అమ్మల్ని వెతుక్కుంటూ పరిగెడుతున్నాయ్... అప్పటికే పాలు పితికేసిన వాళ్ళు తమ తమ గేదెల్ని, దూడల్ని ఇళ్లకు తోలుకెళ్తున్నారు- పాలకేన్లు సైకిళ్లకు తగిలించుకుని వేకువ చీకట్లో బెల్లులు మోగిస్తూ వెడుతున్నారు పాల వ్యాపారస్థులు. రాత్రి తాగిన సారాయి మత్తు దిగి కల్లడికి మెలకువ వచ్చే సరికి వేకువ జాము అయింది. లేచి వీధిలోకి వచ్చి చూసే సరికి వాడికి కనిపించిన దృశ్యం అది.



ఇక పెళ్ళాం నత యింపు. మొదలైంది.

పిల్ల ముండ కుక్కి మంచంలో పడి జ్వరంతో ''అమ్మా... అమ్మా'' అని మూల్గుతూనే ఉండిపోయింది.

గబగబా చెంబుతో నీళ్ళందుకుని కొంచెం నోట్లో పోసుకుని పుక్కిలించి మొహం కడుక్కుని మురికి పట్టిన తలగుడ్డతో తుడుచుకున్నాడు.

నిద్ర మత్తు వదిలిపోయినట్లయింది. తల గట్టిగా ఓసారి విదుల్చుకుని రిక్షా బయటికి లాగి మాటా పలుకు లేకుండా ఎక్కి కూర్చుని సెంటర్ కేసి కదిలాడు.

సెంటర్ కెళ్లే నరికి అప్పటికే అక్కడున్న రిక్షాల వాళ్ళు 'వరన... వరన' అంటున్నారు. వళ్ళు మండిపోయింది కల్లడికి. అలాగని వరన కాదంటే ఏం జరుగుతుందో కూడా వాడికి బాగా తెలును. వరన తప్పిస్తే మళ్ళీ ఆ సెంటర్లో రిక్షా పెట్టుకుని బాడుగ కెళ్లడం కల్ల.

అప్పటికే అయిదో రిక్షా అయిపోయింది కలడిది.

మొదటి రిక్షా పోవాలి. రెండోది, మూడోది పోవాలి. ఆ తర్వాత నాల్గోది కదిలితే గాని వాడి వంతు రాదు——

రిక్షాని వరనలోకి లాగి టాప్ దించి వెనక టైర్ల క్రింద రాయిపెట్టి వచ్చి రిక్షాలో కూర్చుని ఓ బీడీ ముక్క నలిపి నోట్లో పెట్టుకుని అగ్గి పుల్లతో వెలిగించుకుని గట్టిగా ఓ దమ్ము లాగాడు.

పొగ గుండెల్లోకి పోయి వెచ్చగా తకింది.

కళ్ల ముందు జ్వరంతో వంకర్లు తిరిగిపోతున్న పిల్ల ఏడుస్తూ కనిపించింది.

కడుపున పుట్టిన బిడ్డ కాలిపోయే జ్వరంతో పొగలు సెగలై మసిబొగ్గు లాగా మాడిపోత ఉంటే ఏ కసాయి తండ్రి కడుపు మటుకు తరుక్కుపోదు?

అందులో ఒక్కగానొక్క నలును. కల్లడి కడుపూ తరుక్కుపోయింది.

కాని ఏమిటి లాభం?

జ్వరం తగ్గాలంటే డబ్బు కావాలి. మందుగ్గాను పాతిక రూపాయలు కావాలి - మామూలుగా అయితే కల్లడికి ఆ మొత్తం నంపాయించడం పెద్ద పనేం కాదు. పట్టుబట్టి నాలుగు అయిదు బాడుగులు లాగేస్తే చేతిలో పడిపోయేవి.

కాని ఆ ఊరుకో పోలీసాఫీసరొచ్చి ఆటోలన్నింటికి మీటర్లు తగిలించే ఏర్పాట్లు చేశాడు. దాంతో జనాలకి ఆటోపిచ్చి పట్టుకుంది. నాలుగు రూపాయలిచ్చి రిక్షాలో వెళ్ళే వాళ్ళు అయిదారు రూపాయలు ఇచ్చయినా నరే ఆటోల్లో వెళ్లడం మొదలెట్టారు.

రిక్షా వాళ్ళు కడుపు కొట్టినట్లయిపోయింది. గిరాకీలు తగ్గిపోయాయి. అడిగినంతకి వెళ్దామన్నా రిక్షాల వైపు వచ్చే వాళ్ళే తక్కువయిపోయారు.

నిన్నటి రోజున రిక్షా లాగినందుగ్గాను కల్లడి చేతిలో పదిహేను రూపాయలు వడ్డాయి. టీలకని బీడీలకని అయిదురూపాయలు కరిగిపోయాయి. ఇక మిగిలింది పది రూపాయలు.

'ఒనర్ కివ్వాల్సిన 'రోజు బాడుగ'కి ఎగనామం పెట్టేసి ఆ డబ్బుతో పిల్ల ముండ కోసం నగం మందులైనా కొనుక్కు వెళ్దామనుకున్నాడు.

సాయంకాలమయితే కల్లడికి టంచనుగా గుర్తుకొచ్చేది సారాయి. రోజులానే సారాయి వానన ముక్కుపుటాలకి తగిలినట్లనిపించింది.

'ఛీ రోజూ ఉండే ఎదవ త్రాగుడే... ఈ ఒక్క రోజూ మానెయ్యకుంటే ఎందుకు బ్రతకడం... ఏ రైలు కిందనో లారీ కిందనో పడి ఛస్తే పీడ విరగడయిపోదూ....' తన

గంగులు: ఏరా మోహన్ ! ఈ కప్‌ను ఎక్కడి నుంచి తెచ్చావురా? అడిగాడు కొడుకుని

మోహన్: పరుగు పందెంలో గెలిచాను.

గంగులు: పరుగు పందెంలోనా! నువ్వు ఒక్కడివే పరిగెత్తావా ఏం?

మోహన్: అదేం లేదు నాన్నా, నా వెంట పోలీసులు, ప్రజలు, ఈ కప్ సొంతదారు కూడా పరుగెత్తారు. కానీ వాళ్ళెవ్వరికీ చిక్కకుండా ఈ కప్‌ను తేగల్గాను.

-శైలేష్‌కుమార్
భివాండి

మందు వ్యసనానికి విరుగుడు మందేసుకుని ఇంటికి ఇంటికి కదిలాడు.

దార్లో దొంగ సారాయి దుకాణం వచ్చే నరికి కల్లడి కాళ్ళు రిక్షా తొక్కనని మొరాయించాయి. అనుకున్న మాటలన్నీ మూటకట్టి రిక్షాలో వేసి వెళ్ళి దుకాణంలో కూర్చున్నాడు కల్లడు.

సారాయి కడుపులో పడింది, కల్లడికి


జేబులో ఉన్న పది కాక మరో పది రూపాయలు అప్పు చేయించింది సారాయి. నిషా తలకెక్కుతుండగా ఆ రాత్రివేళ రిక్షా తీసుకెళ్ళి గుడిసె పక్కన నెట్టేసి పక్క మీద పడిపోయాడు కల్లడు.

వేకువజాముకి మత్తు దిగింది. ఇక పెళ్ళాం నతయింపు మొదలైంది. ఆ పోరు పడలేకనే వచ్చి వరనలో పడ్డాడు.

గంట గడిచినా బేరమొక్కటీ తగలకపోయింది. బాగా తెల్లారినా మొదటి రిక్షానే కదలకపోయింది. ఆ లెక్కన సాయంత్రానికయినా చేతిలో ఓ పది రూపాయలు పడ్తాయన్న నమ్మకం లేకపోయింది. ఇక బేరాన్ని నమ్ముకుని కూర్చుంటే కాదనుకున్నాడు.

పాతిక రూపాయలు చేతిలో పడే మార్గాల కోసం ఆలోచిస్తుంటే తన రిక్షా ఓనరు గుర్తుకొచ్చాడు కల్లడికి.

అమ్మో! అసలే వారం రోజుల్నుంచి 'రోజు బాడుగ' కూడా ఇవ్వడం లేదు. మళ్ళీ ఇపుడు పాతిక రూపాయల కోసం వెళ్తే మొహం మీద కొట్టడూ...



ఒక ఊళ్ళో గ్రామస్తులంతా శ్రమదానంతో స్విమ్మింగ్ పూల్‌ను నిర్మిస్తున్నారు. ఆ దారిన వెళ్తున్న పిసినారిని నిలిపి నీ వంతుగా నీవు కూడా ఏమైనా సహాయం చేయమని అడిగారు. ఆ ఆసామి నరేనని వెళ్ళి బకెట్ నీళ్లు తెచ్చి స్విమ్మింగ్‌పూల్‌లో పోసి వెళ్ళిపోయాడు.

-సుభాష్
షోలాపూర్

ఎందుకు కొడ్తాడు? తనేమైనా ఇవ్వనన్నాడా... మోసం చేశాడా... నర్దుబాటు కాక బేరాల్లేక ఇవ్వలేదు.

అన్నీ వాడికి వాడే అనుకున్నాడు.

రిక్షాని వరనలోనే ఉంచేసి మెల్లగా అక్కణ్నుంచి ఓనర్ ఇంటికేసి దారి తీశాడు. కల్లడు వెళ్ళేసరికి ఆరుబయట కుర్చీలో కూర్చుని నిద్ర కళ్ళు నలుపుకొంటున్నాడు ఓనరు.

గేటు తీసిన చప్పుడుకి తలెత్తి చూశాడు.

'నమస్తే సామీ' చేతులెత్తి దండం పెట్టాడు కల్లడు.

ఎక్కువసేపు అక్కడుండడం ఇష్టం లేదు కల్లడికి. నేరుగా అసలు నంగతికొచ్చేసి పిల్లముండకి జ్వరమొచ్చిన నంగతి చెప్పాడు. పాతిక రూపాయలు దయచేసి ఇప్పిస్తే మొత్తం వారం రోజుల బాడుగతో కలపి నాలుగు అయిదు రోజుల్లో తీర్చేస్తానన్నాడు.

కల్లడి మాటలకి పకపకమని వెకిలిగా నవ్వాడు ఓనరు.

'ఒరే కల్లా! కొడుకులు నా మాట వినరు, కూతుళ్ళు అసలే వినరు, చివరికి కట్టుకున్న పెళ్ళాం కూడా లెక్కచెయ్యదురా... ఉన్న నాలుగు డబ్బుల్తో ఓ పాతిక రిక్షాలు కొని మీ ఎదాన వేస్తే మీరు బాడుగ డబ్బులు ఇవ్వకపోతే... నాకెక్కణ్నుంచి వస్తాయిరా డబ్బులు' మెట్ట వేదాంతం పలికాడు ఓనరు.

అవి నిజాలు కావని కల్లడికి బాగా తెలును.

నోరు తెరిచి మళ్ళీ అడుక్కున్నాడు. ప్రయోజనం లేకపోయింది.

ఇంతలో ఓనరు కూతురొచ్చింది... నాన్నా కాఫీ తీసుకో... అంటూ. దాంతో మళ్ళీ పిల్లముండ గుర్తుకొచ్చింది. పాతిక రూపాయల కోసం తొందరపాటు మొదలైంది.

తిరిగొస్తుంటే కల్లడికి ఏడుపొచ్చింది... పిల్లముండకి పాతిక రూపాయల కోసం... తను పడుతున్న అగచాట్లు తలుచుకొని...

తర్వాత తాగుడు మీద తెగ కోపం వచ్చింది. 'అసలు రాత్రి తను తాగకుంటే ఏమయ్యేది? ఛ నీ బ్రతుకేం బ్రతుకురా ఎదవ బ్రతుకు... థూ' తనని తనే తిట్టుకున్నాడు కల్లడు.

బేరం నంగతి గుర్తుకొచ్చి మళ్ళీ గబగబా సెంటర్‌కి పరిగెత్తుకొచ్చేసరికి వరనలో రిక్షాలు ఒక్కటీ కదలకుండా వరనలోనే ఉన్నాయి.

పదిహేనేళ్ళ ప్రాయంలో తాగుడు అలవాటయింది కల్లడికి. తన ఈడు వాళ్ళు నరదాకి తాగుదాం రమ్మంటే వెళ్ళాడు. వెళ్ళాక కొంచెమన్నది మరి కొంచెం తాగించారు. నిషా కమ్మగా ఉండిపోయిందప్పుడు.

అప్పట్నుంచీ తాగుడే తాగుడు. ఒక్క రోజు తాగకపోతే అస్సలా రోజు గడిచినట్లే అనిపించేది కాదు కల్లడికి.

రాను రాను తాగుడు కారణంగానే జబ్బులొచ్చిపడ్డాయి. ఆరోగ్యం నరి లేకుంటే రిక్షా తొక్కడం సున్నా.

తాగుడు నంగతులు గుర్తుకు తెచ్చుకొనేసరికి దిగులు ఆవరించింది కల్లడిని. తెగులొచ్చిన కోడిలా ముడుచుకుని రిక్షాలో కూర్చుండిపోయాడు.

పాతిక రూపాయల విషయం కొరకరాని కొయ్య అయిపోయింది.

'ఒరేయ్ కల్లడేందిరా వొచ్చిందగ్గర్నుంచి అట్లా ముడుచుకు కూర్చుని ఉన్నాడు - మూడో పెపంచక యుద్దం రాబోతున్నట్లు' అన్నారెవరో.

వాళ్ళతో మాట్లాడ్డం నయించనట్లుగా ఊర్కుండిపోయాడు కల్లడు.

'పెపంచక యుద్దం కాదురా, సారాయి పొట్లం'

అన్నాడు ఇంకొకడు.

'అఁ అఁ అట్టే ఈ మధ్య రోజుకో దూడ ఛస్తా ఉంటే *ముప్పూటలా తాగి తందనాలాడతా ఉండినాడు. పాపం* రాత్రి పొట్టానికి పైసలు మిగిలుండవ్...'

దూడ చావు సంగతి వింటూనే కల్లడి మొహంలో మెరుపు మెరిసింది.

పాల వ్యాపారస్థులు ఎక్కువ కావడంతో ఆ ప్రాంతంలో గేదెలు ఎక్కువ. ఆ గేదెల లేగదూడలు కొన్ని జబ్బులొచ్చి చచ్చిపోతుంటాయి. అవి బ్రతికుంటే ఎక్కడ పాలు విడిచి పెట్టాల్సి వస్తుందోనని కొన్ని దూడల్ని కావాలనే వరలోకానికి సాగనంపుతారు కొందరు గేదెలు కలవాళ్ళు. కొన్ని దూడలు రోడ్లపై పరిగెడుతూ బస్సుల క్రింద, లారీల క్రింద పడి చచ్చిపోతుంటాయి.

మొత్తానికి దూడ ఛస్తే మొదటగా వర్తమానం అందేది కల్లడికే. అవసరానికి వాడు అందుబాటులో ఉండడమే అందుకు కారణం కావచ్చు.

'దూడ చచ్చిందిరా' అంటే నరి మిగతా పనులన్నీ క్షణాల మీద చేస్తాడు. చచ్చిన దూడని రిక్షాలో వేసుకుని తీసుకెళ్ళి దాని చర్మం అమ్ముకుంటాడు. దూడల వయసుని బట్టి చర్మం రేటు మారుతుంటుంది.

అలా దూడల్ని చర్మం కోసం అమ్ముకుంటే కల్లడికి దూడ ఒక్కొంటికి యాభయి నుంచి వంద రూపాయల దాకా గిట్టేవి.

ఇటీవల కల్లడి అదృష్టం బావుండి దూడలు లెక్కకు మిక్కిలిగా చచ్చాయి. వచ్చిన డబ్బు లెక్కువయిపోయి తాగి తందనాలాడి రోడ్లమీద పడి దొర్లాడు కల్లడు. ఆ తర్వాత 'తాగకుంటే ఎంత మిగిలేదో' అని మొసలి కన్నీరు కార్చుకొన్నాడు.

ఏదో ఒక దూడ చావడం మినహా పాతిక రూపాయలు దొరికే మార్గం ఇంకేదీ లేదనిపించింది కల్లడికి.

కాని తననుకోగానే దూడ ఛస్తుందా? మరెలా?

దిక్కులు చూస్తుంటే వినాయకుడి గుడి కనిపించింది. తన కోరిక దేవుడు తప్ప ఇంకెవరూ తీర్చలేరనిపించింది. వెంటనే రిక్షాలోంచి లేచి వెళ్ళి రోడ్డు దాటి వినాయకుడి గుడి ముందు నించుని దేవుడికి చేతులెత్తి దండం పెట్టి వేడుకోసాగాడు.

'సామీ, పిల్లముండ చావడానికి సిద్ధంగా ఉంది. పాతిక రూపాయలు కావాలి. ఒక్కటంటే ఒక్క దూడ చచ్చేలా చేసి పుణ్యం కట్టుకుంటే మందులు దొరుకుతాయి...' దేవుణ్ని కోరుకున్నాడు కల్లడు.

తిరిగొచ్చి రిక్షాలో కూరుటుంటే కల్లడిని చూసి అంతా వక్కుమని నవ్వారు. అవేం పట్టించుకునే స్థితిలో లేడు వాడు.

మనస్సులో మళ్ళీ మళ్ళీ 'ఓ దూడ ఛస్తే ఎంత బావుణ్ణు' అనుకున్నాడు. బావుండడమేమిటి... చావాలి... ఓ దూడ చావాలి - అలాగయితే పాతిక రూపాయలు క్షణాల మీద చేతిలో పడిపోతాయి. చచ్చిన దూడని చర్మం కోసంగా అమ్ముకుంటే రెడీ కాష్...

అంతే! ఇక తారకనామ జపం మాదిరి అయిపోయింది.

'దూడ చావాలి సామీ, అఁ దూడ చావాలి... ఒక్క దూడ చాలు... ఓ 'దూడ చావాలి సామీ' అని లోపల్లోపల బలంగా కోరుకుంటూ ఉండిపోయాడు.

దూడ చచ్చిందని చెప్తే అది వాడికిపుడు చల్లటి వార్త!

ఎక్కడుండిపోయాడో - ప్రక్కనున్న సాంబిగాడు భుజం తట్టేసరికి ఉలిక్కిపడి ఈ లోకంలో కొచ్చి పడ్డాడు...

## మహా సస్పెన్సులు

"రాత్రి నేను ప్రదర్శించిన నాటకం చూశారు కదా... ఎలా ఉంది?" ఓ కళాకారుడు అడిగాడు తన స్నేహితుణ్ణి.

"ఓహ్! మీ నాటకం భలే సస్పెన్స్‌తో నడిచిందిలే"!

"సస్పెన్సా"?

"అవును మరి- టికెట్ కొనుక్కొని ఆడిటోరియంలోకి వచ్చాక స్టేజీ మీద తెర ఎంత సేపట్లో తీస్తారో తెలియని సస్పెన్స్. ఆ తర్వాత మొదటి భాగం పూర్తయి రెండో భాగం ఎప్పుడు మొదలవుతుందో అర్థంకాని సస్పెన్స్! చివరికి మీ నాటకం ఎప్పుడు పూర్తవుతుందో... ప్రేక్షకులు మిమ్మల్నేం చేస్తారో తెలియని సస్పెన్స్..." అంటూ చెప్పుకు పోయాడు స్నేహితుడు.

డా|| శివ, [బషీరాబాద్]

'ఒరే కల్లా ఆయనెవరో చూడు... నిన్ను పిలుస్తున్నాడు'

ఎపుడూ చూసిన మొహంలా అనిపించలేదు. అయినా రోడ్డు దాటెళ్ళి అతని దగ్గరగా వెళ్ళి నిలబడ్డాడు.

'అక్కడో దూడ లారీ క్రింద పడి చచ్చిందిరా' ఆయన మాటలో చెప్పలేనంత ఆశ్చర్యంలో ముంచి తీసి ఇవతల పారేసినట్లయిపోయింది కల్లడి పరిస్థితి. తనెక్కడ ఉన్నాడో ఏం వింటున్నాడో తెలీనట్లయిపోయింది. సంతోషం పట్టలేకపోయాడు. మొహం వెలిగిపోయింది.

వినాయకస్వామిలో మహత్యం ఉందనిపించింది.

ఆశ్చర్యం లోంచి తేరుకునేసరికి దూడ చచ్చింది పొమ్మన్నాయన సైకిల్ తొక్కుకుంటూ నాలుగు అడుగులు ముందుకు వెళ్ళిపోయాడు.

తేరుకుని వెనకబడి పరిగెత్తి 'ఎక్కడ బాబూ' అనడిగాడు.

'మీ ఇంటికెళ్ళే దారిలోనే... త్వరగా వెళ్ళు... ఈ లోపు ఇంకెవడయినా తన్నుకెళ్ళిపోతాడేమో' అంటూ

## తండ్రి పోలిక

మీకుర్రాడు చదువులో చాకు! కానీ క్లాసులో ఆడపిల్లలతో ఎక్కువగా స్నేహం చేస్తున్నాడు. ఈ విషయంలో మీరేమీ బెంగపడకండి! వాడి ఈ అలవాటు మాన్పటానికి నేనో ఉపాయం ఆలోచించాను." అని క్లాస్ టీచర్ రాజు రిపోర్టులో రాసి పంపించింది.

"మీ ఉపాయం ఫలించినట్లైతే వివరంగా రాసి పంపించండి. దాన్ని వీడి నాన్నగారి మీద ప్రయోగించి చూస్తాను." అని ఆ రిపోర్టు కింద రాసి పంపించింది రాజు తల్లి.

డా|| శివ,[బషీరాబాద్]

వెళ్ళిపోయాడతను.

సాక్షాత్తూ వినాయకస్వామి మామూలు మనిషిలాగా *సైకిల్ మీద వచ్చి తన కోరిక తీర్చేసినట్లయింది* కల్లడికి.

పట్టరాని ఉత్సాహంతో పరిగెత్తుకుంటూ వచ్చి వరసలోంచి రిక్షా గబగబా బయటికి లాగి ఎక్కి కూర్చుని బలం కొద్దీ తొక్కడం మొదలెట్టాడు.

ఆ వచ్చినాయన ఏం చెప్పాడో వాడెందుకలా పరిగెడుతున్నాడో అర్థం కాక అయోమయంగా చూస్తుండిపోయారు మిగతా రిక్షాల వాళ్ళంతా.

క్షణాల మీద లారీ కొట్టేసిపోయిన దూడ దగ్గరికి చేరుకున్నాడు కల్లడు.

పాతిక రూపాయలు అప్పుడే చేతిలో పడిపోయినట్లు, పిల్లదానికి మందులు పట్టుకుపోయినట్లు, దాని జ్వరం తగ్గిపోయినట్లు ఊహించుకుంటూ రిక్షాని రోడ్డు ప్రక్కగా లాగేసి పరుగు పరుగున చచ్చిన దూడ దగ్గరికి చేరుకున్నాడు.

గుంపుగా మూగి ఉన్నారు. మనుమలు. వాళ్ళని తప్పుకొంటూ లోపలకి జొరబడ్డాడు.

అక్కడి దృశ్యం చూసిన కల్లడి గుండె గుభిల్లుమంది.

గుంపు మధ్యలో నేల మీద చచ్చిన దూడ ఓ పక్కగా పడి ఉంది.

ఆ దూడ మీద పడి ఓ పిల్ల మనిషి చచ్చినట్లు గుండెలవిసిపోయేలా ఏడుస్తోంది. ఆ చోద్యం చూస్తున్నారు చుట్టూతా నించున్న జనాలంతా.

కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్న పిల్లముండని చూశాక కల్లడికి కాళ్ళు చేతులు చల్లడిపోయాయి. ఓ క్షణం పాటు ఏం చెయ్యాలో పాలుపోలేదు.

మళ్ళీ క్షణంలో తేరుకుని పిల్ల ముండని చంకకెత్తుకుని ఓదార్చడం మొదలెట్టాడు. దూడ చచ్చిపోయిందని నోటితో చెప్పలేక చేత్తో చూపిస్తూ అలా ఏడుస్తూనే ఉండిపోయింది కల్లడి కూతురు.

ఎపుడో ఓసారి - చావు బతుకుల్లో ఉన్న దూడని ఎవరో విసిరి పారేస్తే చచ్చాక చర్మానికి అమ్ముకోవచ్చని ఆశపడి ఇంటి దగ్గర తెచ్చి పడేశాడా దూడని...

దానికి చావు తప్పించి గంజి నీళ్ళు పోసి ఎంతో మమకారంగా పెంచుకుంటూ కల్లడి కూతురు సొంతం చేసుకున్న దూడ అది-

తను కోరుకున్న చావు సొంతిట్లోనే ఎదురయ్యేసరికి కలత చెందిపోయాడు కల్లడు. తన కూతురు ఆ దూడను ఎంత మమకారంగా పెంచిందో అలాగే సంపాదించి డబ్బులతో తన కూతుర్ని తాను అంతే మమకారంగా చూసుకుంటే దాని భవిష్యత్తు ఎంతో బాగుండేది. డబ్బులన్నీ సారాకి తగలేసి మందులకు పైసా లేక వెతుక్కొంటున్నాడు. పిల్లముండ జ్వరం తగ్గించక పోతే... చచ్చిన లేగదూడ కళ్ళ ముందు మెదిలింది. కాళ్ళలో వణుకు బయల్దేరింది.

'ఛా... ఇంకేమైనాసరే చచ్చి అయినాపోవాలిగాని సారాయి మటుకు ముట్టుకోకూడదు... అంతా ఈ ఎదవ తాగుడు కారణంగానే వచ్చింది' అనుకుంటూ చంకకెత్తుకున్న పిల్లముండ సాక్షిగా 'సారా సంహారం' ప్రతిజ్ఞ చేసుకున్నాడు.

బహుశా ఆ ప్రతిజ్ఞ ఒట్టిమాట, నీటి మూట కాబోదు.

మొత్తం వ్యవహారం కడుపులో చేరి కుళ్ళ బొడుస్తుండగా రిక్షానక్కడే పారేసి నిప్పులా కాలిపోతున్న పిల్లముండని చంకనేసుకుని కన్నీళ్ళు తుడుచుకుంటూ ఇంటికేసి కదిలాడు. ●